69వ అధ్యాయం

# ٦٩ ـ بَابُ استِحْبَابِ العُزْلَةِ عِنْدَ فَسَادِ الزَّمَانِ أَوِ الخَوْفِ مِنْ فِتْنَةٍ فِي الدِّينِ أَوْ وُقُوعٍ فِي حَرَامٍ وَشُبُهَاتٍ وَنَحْوِهَا

# కల్లోలం, ఉపద్రవాలు చెలరేగినప్పుడు ఏకాంతాన్ని ఆశ్రయించటం

قال الله تعالى: ﴿ فَفِرُّوٓاْ إِلَى ٱللَّهِ إِنِّي لَكُم مِّنْهُ نَذِيرٌ مُّبِينٌ ۝ ﴾ [الذاريات: ٥٠].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు : "అల్లాహ్ వైపునకు పరుగెత్తండి. నేను ఆయన తరఫున మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడుగా వచ్చాను."

*(అజ్ జారియాత్ : 50)*

**వివరణ :**

అల్లాహ్ వైపునకు పరుగెత్తడమంటే, ఆయన్ని విశ్వసించి, ఆయన విధేయతను పాటించడమని అర్థం. గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మలై) ఈ సూక్తిని ఇక్కడ పొందుపరచటంలోని ఔచిత్యం ఏమిటంటే, సామూహిక జనజీవనంలో కల్లోలాలు చెలరేగి, ధర్మంలో ఉపద్రవాలు తలెత్తి ధర్మాన్ని ఆచరించడమే దుర్భరమైపోయినప్పుడు మనిషి ఆ కల్లోలభరిత వాతావరణాన్ని వదలిపెట్టి కొండలు, అడవుల్లోకెళ్ళి దైవారాధన చేసుకుంటూ ప్రశాంతంగా జీవితం గడుపుకోవటం మేలు. దానివల్ల మనిషి కనీసం తన ధర్మాన్నయినా రక్షించుకోగల్గుతాడు.

٥٩٧ ـ وعن سعد بن أبي وقّاص رضي الله عنه قال: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُول: «إِنَّ اللهَ يُحِبُّ العَبْدَ التَّقِيَّ الغَنِيَّ الخَفِيَّ» رواه مسلم. المُرَاد بـ «الغَنِيِّ»: غَنِيُّ النَّفْسِ، كما سَبَقَ في الحديث الصحيح.

597. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) తెలియజేశారు : దైవానికి భయపడుతూ, (ఇహలోకం పట్ల) నిరపేక్షాభావంతో, గుట్టుగా జీవితం గడిపే మనిషిని దేవుడు ప్రేమిస్తాడు. (ముస్లిం)

ఇంతకు ముందు చెప్పినట్లు ఇక్కడ 'గనీ' అంటే ఆత్మ సంతృప్తితో, నిరపేక్షా భావంతో ఉండేవాడని అర్థం.

*(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)*

598. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠమైన వాడెవడు?" అని అడిగాడు. "తన ధనప్రాణాలను దైవమార్గంలో అర్పించే విశ్వాసి" అని చెప్పారు దైవప్రవక్త (సల్లం). అతని తరువాత ఎవడు శ్రేష్ఠుడు?" అని అడిగాడా వ్యక్తి. అందుకాయన "ఏదో ఒక పర్వత కనుమలో వెళ్ళి ఒంటరిగా తన ప్రభువును ఆరాధించుకునేవాడు" అని చెప్పారు.
వేరొక ఉల్లేఖనంలో, "దైవానికి భయపడుతూ, ప్రజలకు కీడు తలపెట్టకుండా జాగ్రత్తపడేవాడు" అని ఉంది.

*(బుఖారీ-ముస్లిం)*

٥٩٨ - وعن أبي سعيد الخُدري رضي الله عنه قال: قَالَ رجُلٌ: أَيُّ النَّاسِ أَفضلُ يَا رَسولَ اللهِ! قال: «مُؤْمِنٌ مُجَاهِدٌ بِنَفْسِهِ وَمَالِهِ في سَبِيلِ اللهِ» قال: ثم من؟ قال: «ثم رَجُلٌ مُعْتَزِلٌ في شِعْبٍ مِنَ الشِّعَابِ يَعْبُدُ رَبَّه». وفي روايةٍ: «يَتَّقِي الله، وَيَدَعُ النَّاسَ مِنْ شَرِّهِ» متفقٌ عليه.

*(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో కూడా దైవమార్గంలో పోరాటం తర్వాత రెండో స్థానంలో కేవలం దైవారాధన చేయటం కోసం, తన మూలంగా ప్రజలకు హాని కలగకూడదనే ఉద్దేశ్యంతో ఏకాంతాన్ని ఆశ్రయించేవాడి గొప్పదనం వివరించబడింది. ఇంకా ధర్మ సందేహాలను గురించి పండితులను అడిగి తెలుసుకోవటం అభిలషణీయమనే విషయం కూడా ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.

599. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి)గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియజేశారు: అతిత్వరలోనే ఒక కాలం రానున్నది. అప్పుడు ముస్లిం యొక్క శ్రేష్ఠమైన సంపద మేకలు అయి ఉంటాయి. వాటిని తోలుకొని అతను పర్వత శిఖరాలపైకి, వర్షం కురిసే (అడవి) ప్రాంతాలకు పోతాడు. వాస్తవానికి అతను తన ధర్మాన్ని ఉపద్రవాల నుండి

٥٩٩ - وعنه قال: قال رسولُ الله ﷺ: «يُوشِكُ أَنْ يَكُونَ خَيْرَ مَالِ المُسْلِمِ غَنَمٌ يَتْبَعُ بِهَا شَعَفَ الجِبَالِ، وَمَوَاقِعَ القَطْرِ يَفِرُّ بِدِينِهِ مِنَ الفِتَنِ» رواه البخاري. وَ«شَعَفُ الجِبَالِ»: أعلاها.

కాపాడుకోవటానికే అలా ఊరు విడిచి వెళ్ళిపోతాడు. (బుఖారీ)

*(సహీహ్ బుఖారీలోని విశ్వాస ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

రానున్న కాలంలో ప్రజల నీతి నడవడికలు ఎంతగా దిగజారిపోతాయంటే మనుషుల మధ్య ఉండి ధర్మాన్ని ఆచరించటం కష్టసాధ్యమైపోతుంది. అలాంటి సమయంలో ధర్మాన్ని కాపాడుకోవటం కోసం జనారణ్యాలను వదలివెళ్ళటం తప్ప గత్యంతరం ఉండదు.

٦٠٠ - وعَنْ أبي هُريرة رضي الله عَنه عَنِ النَّبِيِّ ﷺ قال: «مَا بَعَثَ اللهُ نَبِيّاً إلَّا رَعَى الغَنَمَ» فَقَالَ أَصْحَابُه: وَأَنْتَ؟ قَالَ: «نَعَمْ، كُنْتُ أَرْعَاهَا عَلَى قَرَارِيطَ لأَهْلِ مَكَّةَ» رواه البخاري.

600. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (స) "దేవుడు పంపిన ప్రతి ప్రవక్త మేకల్ని కాసాడు" అని అన్నారు. ఆ మాట విని సహచరులు ఆశ్చర్యంగా "మీరు కూడా కాసారా?" అని అడిగారు. దానికాయన, "అవును, నేను కొన్ని ఖీరాతుల జీతంపై మక్కావాసుల మేకల్ని కాసేవాణ్ణి" అని అన్నారు. (బుఖారీ)

*(సహీహ్ బుఖారీలోని బాడుగల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

మేకల్ని కాయటానికి చాలా ఓర్పు, శ్రద్ధ అవసరం. ఒకవిధంగా ఇది సహనానికి అభ్యాసం లాంటిది. ఈ అభ్యాసం దైవప్రవక్తల లక్ష్యసాధనలో ఉపయోగపడుతుంది. తాము దైవ సందేశం అందజేయబోయే ప్రజలపట్ల తమ వ్యవహార శైలి ఎలా ఉండాలి, ప్రజల నుండి ఎదురయ్యే కష్టాలను ఎలా భరించాలి అన్న విషయం దైవప్రవక్తలకు బోధపడుతుంది.

٦٠١ - وعنه عَنْ رسولِ الله ﷺ أنه قال: «مِنْ خَيْرِ مَعَاشِ النَّاسِ لَهُمْ رَجُلٌ مُمْسِكٌ عِنَانَ فَرَسِهِ فِي سَبِيلِ اللهِ، يَطِيرُ عَلَى مَتْنِهِ، كُلَّمَا سَمِعَ هَيْعَةً أَوْ فَزْعَةً، طَارَ عَلَيْهِ يَبْتَغِي القَتْلَ أَوِ المَوْتَ مَظَانَّه، أَوْ رَجُلٌ فِي غُنَيْمَةٍ فِي رَأْسِ شَعَفَةٍ مِنْ هٰذِهِ الشَّعَفِ، أَوْ

601. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : ప్రజలందరిలోకెల్లా అత్యుత్తమ జీవి దైవమార్గంలో తన గుర్రపు కళ్ళెం చేతబట్టుకొని దానిపై స్వారీ చేసి మెరుపు వేగంతో (అటూ ఇటూ) వెళుతుంటాడు. ఎక్కడినుంచయినా ప్రేలుళ్ళు, ఆందోళన కలిగించే

بَطْنِ وَادٍ مِنْ هٰذِهِ الأَوْدِيَةِ، يُقِيمُ الصَّلاةَ، وَيُؤْتِي الزَّكَاةَ، وَيَعْبُدُ رَبَّهُ حَتَّى يَأْتِيَهُ اليَقِينُ لَيْسَ مِنَ النَّاسِ إلَّا فِي خَيْرٍ» رواه مسلم.

శబ్దాలేవయినా వినపడితే మెరుపులా అక్కడికి చేరుకుంటాడు. తాను హత మయ్యే, మరణాన్ని పొందే స్థలాల్ని వెతుక్కుంటూ ఉంటాడు.

లేక (అత్యుత్తమ జీవి ఎవరంటే) ఏదయినా పర్వత శిఖరంపైకిగాని లేదా ఏదయినా లోయకుగాని కొన్ని మేకల్ని తోలుకొని వెళ్ళి స్థిరపడతాడు. అక్కడే నమాజును స్థాపిస్తాడు. జకాత్ దానం చెల్లిస్తాడు. తన ప్రభువును ఆరాధిస్తూ ఉంటాడు. ఆఖరికి అతనికి మరణం వచ్చినప్పుడు అతను ప్రజల మధ్య మంచి స్థితిలో ఉంటాడు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని నాయకత్వ ప్రకరణం)*

«يَطِيرُ» أَيْ: يُسْرِعُ. وَ«مَتْنُهُ»: ظَهْرُهُ. وَ«الهَيْعَةُ»: الصَّوْتُ للحَرْبِ وَ«الفَزْعَةُ»: نَحْوُهُ. وَ«مَظَانُّ الشَّيْءِ»: المَوَاضِعُ الَّتِي يُظَنُّ وُجُودُهُ فِيهَا. وَ«الغُنَيْمَةُ» - بضم الغين - تصغير الغنم. وَ«الشَّعَفَةُ» بفتح الشين والعين: هي أَعْلَى الجَبَلِ.

'యతీరు' అనగా తొందర చేస్తున్నాడని భావం. 'మత్నుహూ' అనగా అతని వీపు. 'హైఅతున్' అనగా యుద్ధ శబ్దం (పేలుళ్లు, ఫైరింగులు మొదలగునవి). 'ఫజ్అతు' అర్థం కూడా అలాంటిదే. 'మజానుష్షై' అనగా ఒక వస్తువు ఉండ గలదన్న నమ్మకం ఉన్నచోట. గునైమా అనగా కొన్ని మేకలు. 'షఅఫా' అంటే పర్వతపు అగ్రభాగం(శిఖరం) అని అర్థం.

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో ఇద్దరు వ్యక్తుల్ని ప్రజలందరిలోకెల్లా గొప్ప వ్యక్తులుగా అభివర్ణించటం జరిగింది. ఒకతను : జిహాద్ (ధర్మయుద్ధ) సన్నాహాల్లో తలమునకలై ఉండి దైవమార్గంలో పోరాటానికి సదా సిద్ధంగా ఉండే వ్యక్తి. రెండవతను : తన ధర్మాన్ని కాపాడుకోవటానికి, దానిని ఆచరించటానికి సామూహిక జనజీవనానికి దూరంగా కొండల్లో, అడవుల్లో స్థిరపడేవాడు.